

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 11 జూన్ 2025 | 12 పేజీలు





# మాతృసేవకు మంగళం!

- గర్భిణీలకు సులువుగా అందే వైద్య సేవలు ఇబ్బందికరం
- ప్రైవేట్ ఆసుపత్రులపై ప్రజల మొగ్గు
- ఏరియా ఆసుపత్రికి ప్రజల తగ్గుముఖం
- వంద పడకల ఆసుపత్రిలో 100 డెలివరీ కూడా అయిత లేవు
- మాతృ సేవపై దృష్టి పెట్టాలని కోరుతున్న ప్రజలు

**సూర్య, వేములవాడ**

వేములవాడ ప్రాంతీయ దవఖానాలో గతంలో మంచి ఫలితాలు ఇచ్చిన కార్యక్రమాలను గాలికి వదిలేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మాతృ సేవకు ఆదరణ లేకుండా పోయింది. అప్పుడున్న కలెక్టర్ ఎంతో కష్టపడి పేద ప్రజలకు ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసం జిల్లా, వేములవాడ ప్రాంతీయ దవాఖానాలో మాతృ సేవా అనే కార్యక్రమం ప్రారంభించారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు వైద్య సేవలు వేగంగా అందడమే లక్ష్యం. అందుకు పీహెచ్సీలో పనిచేస్తున్న ఐదుగురు హెల్త్ సూపర్వైజర్లను వేములవాడ ప్రాంతీయ దవాఖానకు బదిలీ చేసి, వారికి పిఆర్ఓ (మెటర్నిటీ సర్వీస్ ఎగ్జిక్యూటివ్) అనే హోదాను కల్పించారు. 2లో

### ప్రధాన రహదారా....?

# ఇసుక లారీల అడ్డానా..?

- ప్రతినిత్యం పద్మవ్యూహం...!!!
- కిలోమీటర్ల మేర భారీ బారులుగా ఇసుక లారీలు
- నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం అంబులెన్స్ రాకపోకలకు ఆటంకం

**సూర్య, వీణవంక**

కరీంనగర్ - జమ్మికుంట మార్గం ఆసాంతం ప్రధాన రహదారిగా కాకుండా ఇసుక లారీల అడ్డాగా కన్పిస్తోంది. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణం కోసం నిర్మించిన ప్రధాన రోడ్డు మార్గాన్ని ఇసుక లారీలు అమాంతంగా ఆక్రమించాయి. చివరికి ప్రాణాధారమైన అంబులెన్సుల రాకపోకలకు కూడా తీవ్రమైన ఆటంకాన్ని కలిగిస్తున్న ఆ మార్గం.. నిత్యం ప్రమాదభరితంగా పరిణమించింది. ఈ చిత్రాలే ఇందుకు నిదర్శన ంగా కన్పిస్తున్నాయి. ప్రాణాపాయ స్థితిలో నిమిషాల వ్యవధిలో చేరుకోవాల్సిన అంబులెన్స్ వాహనం కూడా రెండు గంటలపాటు ఈ ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకొని కొట్టుమిట్టాడిందంటే (మిగతా 2లో)





### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు

# ఘన స్వాగతం

**సూర్య ధర్మపురి**

రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మంగళ వారం నియోజకవర్గ కేంద్రానికి తిరిగి వస్తున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు నియోజకవర్గ ప్రజలు ధర్మారం మండలం పత్తిపాక ఎక్స్ రోడ్డు, ధర్మారం, పెగడపెల్లి, వెల్గటూర్, గొల్లపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి నియోజకవర్గ కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహానికి (మిగతా 2లో)



# ఓసీపీ-2 విస్తరణకు చిగురుస్తున్న ఆశలు

- 60 ఎకరాల భూమికి క్లియరెన్స్
- మరో 10 రోజుల్లో 28 ఎకరాలకు...

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ -3 డివిజన్ ఓసీపీ -2 విస్తరణకు అడ్డంకిగా మారిన భూసేకరణ తో ఆశలు చిగురించాయి. బుధవారంపేట గ్రామంలో 88.20 ఎకరాల భూమి చేతికి అందక పోతే ప్రాజెక్ట్ మూతపడే అవకాశం ఉంది. 28/6/23లో సింగరేణి (మిగతా 2లో)



# మాతృ సేవకు మంగళం!

**సూర్య, వేములవాడ**

ఇందులో గర్భిణీల వివరాలు నమోదు, బీపీ చెకింగ్, డాక్టర్ కన్సల్టేషన్, రక్తపరీక్షలు, యు ఎస్ జి స్కాన్, ఇతర స్కానింగ్, లేబర్ రూమ్, మందులు లాంటి వైద్య సేవలను వేగంగా గర్భిణీలకు అందించడం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంచి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం ఆర్థిక భారం తగ్గించడానికి ఏర్పాటు చేశారు. ఈ వ్యవస్థ ఏర్పాటయ్యాక వేములవాడ ఏరియా ఆస్పత్రిలో ఓపి, ఐపి, ప్రసవాల సంఖ్య పెరిగాయి. దాంతో పాటు నార్మల్ డెలివరీలు ఎక్కువగానే అయ్యాయి. ఓపి నుంచి మందులు తీసుకొని వెళ్లే వరకు గర్భిణీలకు పి ఆర్ ఓ లు దగ్గరుండి చూసుకునేవారు. ఈ వ్యవస్థ వల్ల ప్రైవేట్ ఆస్పత్రులు డెలివరీలు లేక విలవిల లాడిపోయాయి. అలాంటి మాతృ సేవ వ్యవస్థను గత సంవత్సరం ఆగస్టు నెల నుంచి గాలికి వదిలేసారు. ప్రసూతి రిసెప్షన్ లో ఇద్దరు



ఉండవలసిన వాళ్లను ఒకరిని చేశారు. అలాగే ఐదుగురు పిఆర్వోలు ఉండేదాంట్లో ఒకరైపోయారు. అలాగే రక్త పరీక్షల విభాగం అక్కడి నుంచి కూడా తీసేశారు. ప్రతి గర్భిణికి తోడుగా ఉండాల్సిన పిఆర్వోలు తోడు లేకపోవడంతో సులువుగా అందాల్సిన వైద్య సేవలు ఇబ్బందికరంగా మారిన పరిస్థితి. దీంతో ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకం తగ్గి ప్రైవేట్ ఆసుపత్రులపై ప్రజల ఆదరణ పెరిగింది. మంచి సత్ఫలితాలు ఇచ్చే

ఈ కార్యక్రమం ఆగిపోవడంతో ప్రజలపై ఆర్థిక భారం పడుతుంది. అసలు ఓపి నుంచి ఒకరిని ఎందుకు తొలగించారు, ఐదుగురు ఉన్న పిఆర్ఓలు ఒక్కరే ఎందుకయ్యారు, గర్భిణీలకు ఇబ్బంది లేకుండా జరిగే రక్త పరీక్షల కేంద్రాన్ని ఎందుకు తీసేసారు, అక్కడే ఇచ్చే మందులు ఎందుకు ఇవ్వడం లేదు అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతు న్నాయి. అయితే అప్పుడున్న ఆర్ఎంవోలు, పరిపాలన అధికారి పట్టించుకోపోవడంపై ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. ఎవరి లాభం కోసం ఈ వ్యవస్థను ఆపివేశారనేది ప్రశ్నార్థకం. ఏదీ ఏమైనా ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, మంచి ఫలితాలు ఇచ్చిన ఈ 'మాతృ సేవ' వ్యవస్థను తిరిగి ప్రారంభించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రధాన రహదారా....? ఇసుక లారీల అడ్డానా....?

***(మొదటి పేజి తరువాయి)***

అతిశయోక్తి కాదు. వీణవంక మండల కేంద్రమైన ఇప్పలపల్లి, మల్లారెడ్డిపల్లి, చల్లూరు, కోర్కల్, కొండపాక, కల్లుపల్లి వద్ద ఇసుక ర్యాంపులకు వెళ్లి వచ్చేందుకు కరీంనగర్ – జమ్మికుంట మార్గంలో ప్రధాన రహదారి వెంబడి జంగంపల్లి వద్ద మంగళవారం కిలోమీటర్ల మేర నిలిచి ఉన్న ఈ ఇసుక లారీలే.. ట్రాఫిక్ తీవ్రత కారణానికి ప్రధాన సాక్ష్యాలు......

**- ఇసుక దందా..... అధికారుల అండ....!**

ఇసుక అక్రమ దందాకు పోలీసు, రెవెన్యూ అధికారులు అండగా నిలుస్తున్నారు. మామూళ్ల మత్తుకు అలవాటు పడి అక్రమార్కులతో అంటకాగుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మండల పరిధిలోని వాగుల నుంచి తోడుతున్న ఇసుకను తరలించేందుకు సహకరిస్తున్నారు. ఇందుకోసం ప్రొక్లైన్, ట్రాక్టర్ యజమానుల నుంచి మామూళ్లు



దండుకుంటున్నారు. ఒక్కో వాహనానికి పక్కాగా రేటు ఫిక్స్ చేసి నెలవారీగా వసూలు చేస్తున్నారు. వాహనాలు ఎలాంటి అడ్డంకులు లేకుండా గమ్యస్థానాలకు వెళ్లేలా చర్యలు తీసుకుంటు న్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒకరిని నియమించుకొని కార్యకలాపాలు కొనసాగిస్తు న్నారు. ఉన్నతాధికారులు తనిఖీలకు వచ్చే సమాచారాన్ని ముందస్తుగానే లీక్ చేసి తమ విధేయతను చాటుకుంటున్నారు. కాగా ఇసుక అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్న ప్రభుత్వ మాటలు ప్రకటనలకే పరిమితవుతున్నాయి. క్షేత్రస్థాయిలో పోలీసు, రెవెన్యూ అధికారులే ఈ అవినీతికి అండగా నిలుస్తున్నారు.

**- విఫలమవుతున్న పోలీసులు.....**

ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నా ఇసుక దందాను మాత్రం పూర్తి స్థాయిలో ఆపలేకపోతున్నారు. గడిచిన నెల రోజుల్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు డజను కేసులు నమోదు చేశారు. అయినా అక్రమార్కులు వివిధ దారుల్లో ఇసుకను తరలిస్తూరని, పోలీసుల కనుసన్నలోనే ఈ ఇసుక రవాణా జరుగుతుందని వినికిడి.

**- రోడ్లపైనే నిలుస్తున్న ఇసుక లారీలు..... ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు**

ఇసుక లారీల వల్ల రోజు రోజుకు ప్రజలకు ప్రయాణం అంటేనే ప్రాణ సంకటంగా మారింది.



ఇసుక కోసం క్వారీలకు వెళ్లె లారీల కోసమే రోడ్లు అన్నట్లుగా మారిపోతున్నాయి. ఒకవైపు అధిక లోడ్‌తో ఇసుక లారీలు వెళ్లడంతో రోడ్లపై భారీ గుంతలు ఏర్పడి ప్రయాణం చేయడానికి తీవ్ర అంతరాయం కలుగుతుంది. దీనికి తోడు మరో వైపు ఎక్కడ పడితే అక్కడ లారీ డ్రైవర్లు లారీలను రోడ్ల మధ్యలో నిబంధనలకు విరుద్ధంగా నిలిపి వేసి ప్రయాణికుల ప్రాణలతో చెలగాటం అడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. కాదా ప్రతి శు క్రవారం మండల కేంద్రంలో జరుగుతున్న వారసంతకు తీవ్ర అంతరాయం జరగడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. లారీల నుండి వచ్చే దుమ్ము, ధూళితో శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడుతూ ఆసుపత్రుల పాలవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక లారీలపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఘన స్వాగతం

***(మొదటి పేజి తరువాయి)***

పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ స్వామివారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన సాంప్రదాయ రీతిలో మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ముందుగా శ్రీ యోగానంద నరసింహస్వామినీ



దర్శించుకున్న ఆయనను అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అనుబంధ దేవాలయంలో దర్శించుకున్నారు. వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, సీపతి సత్యనారాయణ రఫీయోద్దీన్, నియోజక వర్గంలో నీ, ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు ఉన్నారు




## ట్రైనీ ఎస్ఐ ని సర్వీసు నుండి తొలగించాలి

**- తిప్పారపు సంపత్**

**సూర్య, హుజురాబాద్**

దళిత యువకుడు బత్తుల మహేందర్ పై సైదాపూర్ ట్రైనీ ఎస్ఐ భార్గవ్ ను సస్పెండ్ చేయడమే కాకుండా సర్వీస్ నుంచి తొలగించాలని టిపిసిసి ఎస్సీ డిపార్ట్ మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ డిమాండ్ చేశారు. మంగళవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ మహేందర్ పై పోలీసులు చేసిన దౌర్జన్యాన్ని సాక్షాదారాలతో పోలీసు ఉన్నతాధికారులకు చూపడంతో వారు ట్రైనీ ఎస్ఐ భార్గవ్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం హర్షనీయమని అన్నారు. దళితుల పై ఏ హొదాలో ఉన్న వ్యక్తి దౌర్జన్యం చేసిన దళితులంతా ఐక్యంగా పోరాటం చేసి ఫలితాలు సాధిస్తారని అన్నారు. గతంలో ఫ్రెండ్లీ పోలీసు ఉండేదని, కానీ ట్రైనీ ఎస్ఐ భార్గవ్, కానిస్టేబుల్ పద్ధతి మార్చుకోవాలని అన్నారు. రక్షకభటులు ప్రజలను రక్షించడానికి ఉన్నారు తప్ప ప్రజలపై దౌర్జన్యం చేయడానికి కాదని అన్నారు. కానిస్టేబుల్ పై కేసు నమోదు చేసి ఎస్ఐ భార్గవ్ ను సర్వీసు నుండి తొలగించాలని ఆయన అన్నారు. సర్వీస్ నుంచి ఎస్ఐ ని తొలగించకపోతే హైకోర్టుకు వెళ్లడానికి తాము వెనకడమని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం, జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, నియోజకవర్గ నాయకులు చల్లూరి రాహుల్, బాధితుడు భక్తుల మహేందర్, న్యాయవాది జీడి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## జవానులు దేశానికి చేసిన సేవలు ఎనలేనివి

**సూర్య, హుజురాబాద్**



ఆపరేషన్ సింధూర్ సమయంలో ఆర్మీ జవానులు దేశానికి చేసిన సేవలు, దేశ రక్షణ కోసం వారు శ్రమించిన విధానం ఎనలేనిదని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆర్మీ జవాన్ రామారపు తిరుపతిని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ తిరుపతి దేశం కోసం ప్రాణాలకు తెగించి పాల్గొనడం అభినందనీయం అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ తిరుపతిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావు మాట్లాడుతూ ఉత్తమ భావాలు కలిగిన, దేశభక్తి కలిగిన యువత నేటి సమాజానికి అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

మానకొండూరు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు మంగళవారం హుజురాబాద్ లో ఘనంగా జరిగాయి. ఆయన జన్మదినం సందర్భంగా హుజురాబాద్ ఆంజనేయ స్వామి దేవాలయంలో దేవాలయ కమిటి చైర్మన్ కొలిపాక శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, అంబేద్కర్ చౌరస్తా వద్ద జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయి పంచారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, మండల అధ్యక్షులు కొల్లూరు కిరణ్, పంజాల అరవింద్, చెల్లూరి విష్ణువర్ధన్, రాజ్ కుమార్, ఎర్ర రవి, సొల్లు దశరథం, ఉప్పు శ్రీనివాస్ పటేల్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, మార్కెట్ డైరెక్టర్ బండారి సదానందం, రేవంత్, సందీప్, రాజు, ఆర్కె బిక్షపతి, నర్సింగ్, రియాజ్, దేవస్థానం డైరెక్టర్లు బల్లు పున్నం చందర్, మాచర్ల నరేష్ గౌడ్, బూసరపు శంకర్, రమేష్, ఎర్ర నాగరాజు, గాలీబ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# రోజువారి సంత.. సమస్యల చింత..

**- సమీకృత రైతు మార్కెట్‌కు మోక్షమెప్పుడో? - రోడ్డుపైనే కూరగాయల అమ్మకాలు**
**- ఏళ్ల తరబడి ప్రజలకు తప్పని తిప్పలు - ఎండకు వానకు అవస్థలు పడుతున్న రైతులు**
**- ఆదాయం ఉన్న సౌకర్యాలు మాత్రం సున్నా - పట్టించుకోని అధికార యంత్రాంగం**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోని రోజువారి సంత సమస్యల చింతగా మారింది. కనీస సౌకర్యాలు లేకపోవడంతో క్రయవిక్రయదారులు నానా అవస్థలు పడుతున్నారు. తై బజార్ వేలంతో ప్రతి ఏటా లక్షల రూపాయల ఆదాయం వస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. రోడ్డుపైనే కూరగాయలు విక్రయించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం కావడంతో వ్యాపారుల తిప్పలు అన్ని ఇన్ని కావు. ఎండకు ఎండుతూ వానకు నానుతూ కూరగాయలు మురిగిపోతున్నాయి.

**- స్వచ్ఛమైన కూరగాయలు**

మండల కేంద్రంలోని రోజువారి సంతలో స్వచ్ఛమైన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు చుట్టుపక్కల పల్లెల నుండి దాదాపు 100మంది రైతులు ప్రతిరోజూ తీసుకువస్తుంటారు. అయితే సంత ప్రధాన చౌరస్తాలోనే జరుగుతుండడంతో వ్యాపారస్తులు కూరగాయలు కొనుగోలు చేయడానికి వచ్చిన జనాలు తీవ్ర ఇబ్బందులు పడుతు



న్నారు. కూరగాయలు అమ్ముకోవడానికి వాటిని కొనడానికి వచ్చే జనాలు వాహనాల పార్కింగ్ విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

**- కొత్తవి నిర్మించాలని ఉద్దేశంతో...**

సమీకృత రైతు బజార్ నిర్మించాలనే ఉద్దేశంతో గత పాలకవర్గం కూరగాయల మార్కెట్‌తో పాటు పక్కనే ఉన్న పాత గ్రామపంచాయతీ భవనాన్ని కూల్చివేశారు. రైతు బజార్ నిర్మించాలని భూమి పూజ కూడా చేశారు. ఇంతలోనే సర్పంచుల పదవీకాలం ముగియడం ఎన్నికల కోడ్ రావడం ప్రభుత్వ మారడంతో మార్కెట్ నిర్మాణం చేపట్టలేదు. దీంతో ఉన్న నీడ పోయి ఎండకు ఎండుతూ వానకు నానుతూ ఎన్నో ఇబ్బందులతో గొడుగులు పెట్టుకొని కూరగాయలు అమ్ముకుంటున్నారు.

**- కనీస సౌకర్యాలు కరువు**

కూరగాయల సంతలో కనీస సౌకర్యాలు లేవు. మూత్రశాలలు త్రాగునీరు వాహనాల పార్కింగ్, నిలువ నీడ లేక కూరగాయల క్రయ విక్రయదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజువారి సంతకు చుట్టుపక్కల గ్రామాల నుండి కాకుండా సిద్దిపేట జిల్లా పరిసర గ్రామాల నుండి రైతులు కూరగాయలు తీసుకొస్తుంటారు.

**- భారీగా పెరిగిన తైబజార్ వేలం**

గతేడాడితో పోలిస్తే ఈసారి తైభాజారు వేలం రెండింతలు అయింది. గతంలో రూ. 1లక్ష 50 వేలు ఉంటే ఈసారి రూ. 3లక్షలు దాటింది. ఆదాయం రెండింతలు పెరిగిన కనీస సౌకర్యాలు మాత్రం కల్పించడం లేదు. రైతుల దగ్గర నుండి తైబజార్ కోసం డబ్బులు మాత్రం ముక్కు పిండి వసూలు చేస్తున్నారు.



**- గొడుగు కిందే అమ్ముకుంటున్నాం..**
**గంజి నారాయణ, వ్యాపారి, గంభీరావుపేట**



కూరగాయల సంతలో ఎండ కు ఎండుతూ వానకు నాను తూ గొడుగు కిందే కూరగాయలు అమ్ముకుంటున్నాం. త్రాగు నీరు మూత్ర శాలలు లేక ఇబ్బందులు పడుతున్నాం. వసతులు కల్పిస్తే బాగుంటుంది.

**- ఇబ్బందులు పడుతున్నాం.**
**ముత్తయ్య రైతు, పొన్నాలపల్లి**



కూరగాయ సంతలో నిలువ నీడ లేదు. వర్షాకాలం కావడంతో రోడ్డు మీదనే గొడుగు పట్టుకుని కూరగా యలు అనుకుంటున్నాం. వానకు కూరగాయలు కుళ్ళిపోతున్నాయి. రోజంతా ఎండలో వానలో ఉండడం వలన అనారోగ్యానికి గురవుతున్నాం.

**- సంతలో వసతులు కల్పించాలి**
**రాచర్ల పార్థసారథి శర్మ, గంభీరావుపేట**



ప్రతిరోజు జరిగే కూరగాయల సంతలో కనీస వసతులు కల్పించాలి. కనీసం మరుగుదొడ్లు త్రాగునీరు వాహనాల పార్కింగ్ లేదు. ప్రతిరోజు కూరగాయలు అమ్ముకోవడానికి వందల మంది వస్తుంటారు. అధికారులు స్పందించి కనీస సౌకర్యాలు కల్పించాలి. సమీకృత రైతు బజార్ నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలి.

# రైతుల అభివృద్దే లక్ష్యంగా సహకార సంఘాలు

**- కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు**

**సూర్య కోనరావుపేట**

రైతుల అభివృద్దే లక్ష్యంగా సహకార సంఘాలు పని చేస్తున్నాయని కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు అన్నారు. కోనరావుపేట మండలం కొలనూర్ సింగిల్ విండో పరిధి లోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు కర్షకమిత్ర పథకం ద్వారా మంజూరైనా లోన్ చెక్కులను కొలనూర్ సొసైటీ కార్యాలయంలో డైరెక్టర్లతో కలిసి అయన రైతులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...సింగిల్ విండో పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన రైతులకు కర్షక మిత్రలోన్లు ఎరవెల్లి ఆనందం 5 లక్షలు, ఆసరి తిరుపతి 4లక్షలు, బొద్దుల మల్లయ్యకు 5 లక్షలు, జవ్వాజి శేఖర్ గౌడ్ 4 లక్షలు, కచ్చకాయల సత్యకు 5 లక్షలు, మొండయ్యకు 6 లక్షలు, G. రాజమల్లయ్యకు 5 లక్షలు మొత్తం 34 లక్షలు చెక్కులను అందజేశామని తెలిపారు.కొలనూర్ సొసైటీ పరిధిలో ఉన్నటువంటి రైతులందరూ ఇట్టి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కాశావేణి మహేష్ యాదవ్, డైరెక్టర్లు గోపాడి జ్యోతి, కాసారపు శ్రీనివాస్, ఇప్ప రాములు, జలగం సాయికిరణ్, గర్గుల నాగిరెడ్డి, జవ్వాజి దేవయ్య, మాజీ సర్పంచ్ కచ్చకాయల బాల్ రెడ్డి, సిఈవో గాజుల రాజేశం తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లలితా సేవా ట్రస్ట్ కుంకుమ పూజలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



శ్రీ లలితా సేవా ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల హరిహంపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. సిరిసిల్ల హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో శ్రీ లలిత సేవా ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కుంకుమ పూజలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి కాశీ పీఠాధిపతులు సుదర్శన దండి స్వామి విచ్చేసి ప్రవచనాలు చేశారు. మహిళలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అమ్మ మాట... అంగన్ వాడి బాట....

**- ఐసిడిఎస్ సూపర్ వైజర్ రేణుక..**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం లింగన్నపేట అంగన్ వాడి కేంద్రం వద్ద మంగళవారం అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్ వైజర్ రేణుక ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మంగళవారం 10 నుండి 17వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం ప్రారంభించామని అన్నారు. 2 సంవత్సరాలు దాటిన పిల్లల పేర్లను ఇంటింటికి తిరిగి నమోదు చేసుకుంటామన్నారు. గర్భిణీలు బాలింతలు చంటి పిల్లలకు అంగన్ వాడి కేంద్రం ద్వారా అందే సేవల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు ఆయాలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం గోరంటల బీజేపీ బూత్ అధ్యక్షుడు సత్యనారాయణ తండ్రి బాలయ్య ఇటీవల మృతి చెందగా మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మండల అధ్యక్షుడు కోడె రమేష్‌లు పరామర్శించారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. వీరి వెంటజిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, ఎల్లారెడ్డిపేట మాజీ మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు విగ్నేష్ గౌడ్, సీనియర్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ, కొంపల్లి రాజేందర్, బూతు అధ్యక్షులు రవీందర్, భాష వేణి రవీందర్, కొమిరిశెట్టి రాజు, రంగు దేవరాజు, ప్యాల్య నాయక్, దండవేణి నర్సింలు, రేపాక రాజు, నరేష్, గజ సింగవరం, దండవేణి హరీష్, మెట్టు నవీన్, శ్రీకాంత్, కొంపల్లి రాజేందర్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినికి సత్కారం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన సిద్ధంశెట్టి శ్రీనివాస్,సుజాత దంపతుల కూతురు శివాని లయోలా కాలేజీలో పీజీ ఫుడ్ టెక్నాలజీలో గోల్డ్ మెడల్ సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సిరిసిల్ల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పీజీలో గోల్డ్ మెడల్ సాధించిన శివానిని ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ సభ్యులు, నాయకులు అభినందించి, జ్ఞాపికను అందజేసి శాలువాలతో సన్మానించారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
బుధవారం 11 జూన్ 2025



# ఈ గుంతలు తీసిందేవారు - పూడ్చేది ఎవ్వరు?

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండల కేంద్రంలో అంగడి బజార్ నుండి శ్రీ వెంకటేశ్వర ఆలయం దాటే వరకు రోడ్డు కు అడ్డంగ దాదాపు ఇరవై పై చిలుకు గుంతలు ఉన్నాయి. ఎందుకు తీశారో ఆ వెంకటేశ్వర స్వామికే తెలియాలి గాని నిత్యం మండల కేంద్రానికి సంద్రళ్లపల్లి, తిరుమలాపూర్, పోతారం కోనాపూర్, సూరంపేట, దమ్మయ్య పేట గోవిందరం, ఈ గ్రామాల నుండి వందల మంది



వాహనదారులు వస్తుంటారు దగ్గర దగ్గర గుంత లు ఉండగా వాహన దారులు సడన్ బ్రేక్ వేయడంతో వెనకాల వాహనాలు అదుపు కాకా ముందున్న వాహనాలకు తకడం ఇలా ఆక్సిడెంట్కు దారి తీస్తున్నాయని ఆటో వాహనదారులు సైతం తెలియజేశారు వీరి రాకపోకలను దృష్టిలోఉంచుకొని అయిన సంబంధిత అధికారులు గుంతలు పుడ్చాలని కోరుతున్నారు.

ఇంత బాగున్నా డబ్బార్ రోడ్డును ఎవరైనా వారి అవ సరాలకు రోడ్డు తవ్వాల్సి వస్తే గ్రామ పంచాయితీ అనుమతితో తీసుకునేలా చూడాలని తదుపరి వారితోనే అది పుడ్చేల చూడా లని అవసరం అయితే కొంత డిపాజిట్ తీసుకొని తవ్విన రోడ్డు సరిగా పూడ్చి నపుడే డిపాజిట్ తిరిగి ఇవ్వాలని లేని యెడల వారి డబ్బులతోనే పూర్తిచేసేలా ఆలోచన చేయాలనీ కోరారు.



**- సన్నీ, గ్రామం కొడిమ్యాల, ఆటో యజమాని**

నిత్యం చుట్టు ప్రక్కల గ్రామాలకు ఆటో తోలుతుంటామని ప్రయాణికుల దృష్టిలోఉంచుకొని గుంతలున్న ప్రాంతం లో నెమ్మదిగా వెళ్లగా వెనకాల వాహ నాలు వచ్చి తమ ఆటోలకు తగులు తున్నాయని వెంటనే గుంతలు పుడ్చాలని కోరారు.గుంతలు తీసిన వారినే పుడ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.



**కట్టేకోల నరహరి, ఆటో యజమాని గ్రామం కొడిమ్యాల**

## గ్రామ మహిళా సంఘాల పధదికారులకు శిక్షణ తరగతులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలంలోని ఐకెపి కార్యాలయంలో గ్రామ మహిళా సంఘాల పదాధికారులకు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగింది. జిల్లా ఐకెపి సెర్ప్ ఎపిడి చరణ్ దాస్ ఇట్టి శిక్షణ తరగతులకు హాజరై మాట్లాడుతూ స్టేట్ సెర్ప్ సి. ఇ.ఓ. ఆదేశాల మేరకు జిల్లా డి. ఆర్. డి. ఓ. పర్యవేక్షణలో జిల్లాలో అన్ని మండలాల్లో నూతనంగా ఎన్నికైన గ్రామ మహిళా సంఘాల కార్యవర్గ సభ్యులకు రెండు రోజుల చొప్పున వారి విధులు, బాధ్యతలు, గ్రామ సంఘాల నిర్వహణ, కట్టుబాట్లు, ఆర్థిక లావాదేవీలపై అవగాహన, ప్రభుత్వం ద్వారా అందించే సేవలు, ఆయా శాఖల తో సమన్వయం, స్వశక్తి సంఘాల పర్యవేక్షణ, మండల, జిల్లా సమాఖ్యలో బాధ్యతలు తదితర అంశాల గూర్చి చెప్పడం జరుగుతుందని అన్నారు. జిల్లా ఐ.బి.డి.పి. యం. మాణిక్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పాత 18 మండలాల్లో రోజు వారిగా ఎస్.ఆర్. పి లచే శిక్షణ తరగతులు ఇవ్వ డం జరుగుతుందని అన్నారు.సెర్ప్ ద్వారా వచ్చిన స్టేట్ రిసోర్స్ పర్సన్ యు. లలిత, కే. అన్నపూర్ణ శిక్షణ తరగతులు ఇవ్వడం జరిగినది.ఇట్టి శిక్షణ తరగతులకు సి.సి. లు పి. గంగారం, బి. రవీందర్, జీ. శ్రీనివాస్, మండ ల సమాఖ్య అధ్యక్షురాలు మారు. సత్తవ్వ, కార్యదర్శి కవిత, సమాఖ్య అసిస్టెంట్ పద్మ, రెండు క్లస్టర్ ల గ్రామ సమాఖ్య కార్యవర్గ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

## పేద విద్యార్థులపై బస్ పాస్ చార్జీలు 20% పెంపు అన్యాయం

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మందా రాకేష్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పేద విద్యార్థులపై బస్ పాస్ చార్జీలు 20% పెంపు అన్యాయం అని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మందా రాకేష్ అన్నారు. బస్ పాస్ ఛార్జీలు 20% పెంపుదలను వ్యతిరేకిస్తూ మంగళవారం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆర్టిసి డిపో మేనేజర్ జగదీశ్వరికి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒకవైపు పెండింగ్ స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్ రాక మూడు సంవత్సరాల నుండి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ పెంచ కుండా సకాలంలో అందించకుండా స్త్రీలకు ఉచిత బస్సులు అందించి గ్రామాలకు విద్యార్థులకు బస్సులు అందించక 20 శాతం బస్ పాస్ చార్జీలపై పెంచి పేద విద్యార్థులకు అధిక భారం మోపడం సిగ్గుచేటని తక్షణమే దీన్ని ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు మహేష్, సులేమాన్, నెహాల్, ఫర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య మేడిపల్లి**



వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడి పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజు మేడిపల్లి మండల కేంద్రంలో మరిపెల్లి లింగం గౌడ్ కు 16,500 రూపాయల, ఆర్మూరు సంజన కు 15000 రూపాయల, గోపురాజు 60000 రూపాయల, పెద్ద వేణి రాజేష్ 29,000 రూపాయల, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మేడిపల్లి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్దిదారులకు అందించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు, మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మార్గం నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉరుమడ్ల నరసయ్య, గోపు రాజిరెడ్డి, మధుకర్, రాజేందర్, ప్రవీణ్, వినోద్, సల్మాన్, తిరుపతిలు పాల్గొన్నారు.

## మోరపెల్లిలో అమ్మ మాట అంగన్వాడి బాట

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలంలోని మోర పెల్లి గ్రామంలోని అంగ న్వాడి కేంద్రం 2లో మంగళవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్కి కొత్తగా వస్తున్న పిల్లలను ఆహ్వానించి పిల్లల తల్లులతో సెల్ఫీ తీసుకోవడం జరిగింది. అనంతరం ఆరోగ్య లక్ష్మి కమిటీ సభ్యులతో మహిళా సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ సంకోజి పద్మారాణి మాట్లా డుతూ 3 నుండి 6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడి స్కూల్కి పంపించా లని కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు మహిళా సంఘం ఆరోగ్య లక్ష్మి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మ మాట... అంగన్ వాడి బాట....

**- ఐసిడిఎస్ సూపర్ వైజర్ రేణుక..**

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం లింగన్నపేట అంగన్ వాడి కేంద్రం వద్ద మంగళవారం అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్ వైజర్ రేణుక ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మంగళవారం 10 నుండి 17వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మండలం లోని అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం ప్రారంభించామని అన్నారు. 2 సంవత్సరాలు దాటిన పిల్లల పేర్లను ఇంటింటికి తిరిగి నమోదు చేసుకుంటామన్నారు. గర్భిణీలు బాలింతలు చంటి పిల్లలకు అంగన్ వాడి కేంద్రం ద్వారా అందే సేవల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు ఆయాలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా సేవా ట్రస్ట్ కుంకుమ పూజలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

శ్రీ లలితా సేవా ట్రస్ట్ ప్రథ మ వార్షికోత్సవాన్ని పురస్క రించుకొని సిరిసిల్ల హరిహ ర పుత్ర అయ్యప్ప స్వామి దేవ స్థానంలో సామూహిక కుంకు మ పూజలు నిర్వహించారు. సిరిసిల్ల హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో శ్రీ లలిత సేవా ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.ఈ కుంకుమ పూజలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి కాశీ పీఠాధిపతులు సుదర్శన దండి స్వామి విచ్చేసి ప్రవచనాలు చేశారు.మహిళలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వానాకాలంలో పశువులకు వచ్చే రోగాలపై అవగాహన

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలం పూడూరు రైతు వేదికలో ప్రతి మంగళవారం నిర్వ హించే రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. కూరగా యల సాగు, పశు పోషణ, వానకాలంలో పశువులలో వచ్చే రోగాల పైన అవగాహన కల్పించడం జరిగింది. పూడూరు రైతు రాంరెడ్డి టమాటా పంట లో సూది పురుగు నివారణ గురించి తెలుసుకొని సందేహాలు నివృత్తి చేసు కున్నారు. ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు తమకున్న సందేహాలను నేరుగా శాస్త్రవేత్తలతో అడిగి తెలుసుకునే అవ కాశం కలదు. దీనిలో మండల వ్యవసాయ అధికారి P.జ్యోతి, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీలత, గ్రీష్మ, రైతులు పాల్గొన్నారు.

# కుల్ఫీ ఐస్‌క్రీమ్‌లో ఈగ...

## - వామ్మో ఐస్ క్రీమ్... అంటూ బెంబేలు... - విక్రయదారుడిపై చర్యలకు డిమాండ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి తన కూతురు కోసం కొన్న కుల్ఫీ ఐస్ క్రీమ్‌లో ఈగ కనిపించడంతో ఒక్కసారిగా కలకలం రేగింది.తన కూతురు ఐస్ క్రీమ్ తింటున్న సమయంలో అందులో ఈగను చూసిన బాధితుడు షాక్ కు గురయ్యాడు. వెంటనే ఐస్ క్రీమ్ బండి వద్దకు వెళ్లి అమ్ముతున్న అతన్ని ప్రశ్నించగా, సదరు వ్యక్తి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడు. అది మాకు తెలియదు ఫ్యాక్టరీలో తయారవుతాయి. కావాలంటే మరోకటి తీసుకోండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్లు బాధితుడు ఆవేదన చెందాడు. ఈ ఘటనతో పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుకుంటున్న ఐస్ క్రీమ్ యజమాన్యాలపై, అలాగే ప్రజల ఆరోగ్యంపై



ఏమాత్రం శ్రద్ధ చూపని ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ లోపంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇలాంటి సంఘటనలు సోషల్ మీడియాలో నిత్యం వైరల్ అవుతున్నా, సంబంధిత అధికారులు మాత్రం కళ్ళు మూసుకున్నారని బాధితుడు మండిపడ్డాడు. ఇలాంటి ప్రమాదకర సంఘటనలు పునరావృతం కాకుండా, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఐస్ క్రీమ్ వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు ఆహార భద్రత అధికారులు ఉంటారా..అన్న విషయం కూడా కొందరికి తెలియని పరిస్థితి ఉంది. అంటే అధికారుల పర్యవేక్షణ ఎంత మేరా కొరవడిందో అర్థమవుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. అధికారులు వెంటనే కల్తీ వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అనుమతులులేని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి

## - ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ - డీఈవోకు వినతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**

జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా ప్రైవేట్ పాఠశాలలను నడుపుతున్న వారిపైన చర్యలు తీసుకోనీ ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనుమతులు లేని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలనీ ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల దోపిడీ అరికట్టాలని పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి



ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ లేకుండా పోయిందని, విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి సంవత్సరం ఫీజులను పరిమితికి మించి వసూలు చేస్తున్నారని అన్నారు. వెంటనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థలలో పాఠ్యపుస్తకాలు దుస్తులు స్టేషనరీ లాంటివి అక్రమంగా అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని,వెంటనే తనిఖీలు నిర్వహించి విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాఠశాలలపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు గద్దల సిద్ధార్థ, పెద్దపల్లి నగర కార్యదర్శి ఆర్నకొండ ఆదిత్య, నాయకులు అభిరామ్, శశాంక్, అభినవ్ పాల్గొన్నారు.

# పంట మార్పిడి వల్ల అధిక లాభాలు...

## - ఎరువులు, పురుగుల మందుల వినియోగంపై అవగాహన
## - వ్యవసాయ పరిశోధన సంస్థ ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ సిద్ది

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పంట మార్పిడి పద్ధతి వలన రైతులు అధిక లాభాలు పొందవచ్చని కూనారం వ్యవసాయ పరిశోధన సంస్థ ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ సిద్ది అన్నారు. మండలంలోని రాంపల్లి రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు- అన్నదాతల అవగాహన వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం కూనారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ సిద్ది ఆధ్వర్యంలో నిర్వహించారు. సమతుల ఎరువులు పురుగుమందుల వాడకంపై అవగాహన కల్పిస్తూ ముఖ్యంగా యూరియా



వాడకం తగ్గించాలని, అవసరం మేరకే పురుగుమందులు వాడాలని సూచించారు. విత్తనాలు ఎరువులు పురుగుమందులు కొనేటప్పుడు రసీదులు తీసుకోవాలని సూచించారు. ఉద్యానవనాధికారి మహేష్ మాట్లాడుతూ పామాయిల్ పంటపై రైతులందరూ దృష్టి సారించాలని తెలిపారు. ఉద్యానవన సాగుకు అవసరమైన పరికరాలు బిందు సేద్యం సబ్సిడీలు ఉన్నాయని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి అలివేణి మాట్లాడుతూ తప్పకుండా రైతులు పంట నమోదు, రైతు గుర్తింపు కార్డు కోసం రిజిస్ట్రీ చేయించుకోగలరని తెలిపారు. మంచి విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి మరియు రసాయనిక ఎరువుల, పురుగు మందులు వాడకంపై విపులంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ విస్తీర్ణాధికారి ప్రశాంత్ పాల్గొన్నారు.

## పుడమిపుత్ర అవార్డు అందుకున్న “సాన”

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శ నగర్ చెందిన ప్రముఖ రైతు సాన రామకృష్ణారెడ్డి పుడమిపుత్ర అవార్డును హైదరాబాదులోని రవీంద్రభారతిలో మంగళవారం అందుకున్నారు. రైతు, జంతు ప్రేమికుడు, సానా రామకృష్ణారెడ్డికి హైదరాబాదులోని రవీంద్ర కాన్ఫరెన్స్ భారతి హాల్లో పుడమి పుత్ర అవార్డును వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు.



కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్‌కు చెందిన పుడమిపుత్ర అవార్డుకు జూరీ కమిటీ ఎంపిక చేశారు.వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అవార్డును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏనుగు నరసింహారెడ్డి, దేవీ లక్ష్మీన రసయ్య, కట్కూరే శంకర్, కే.చంద్రశేఖర్ రెడ్డి,జబ్బార్ ఖాన్, నల్లవెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రొంపికుంటలో బడి బాట ర్యాలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**




కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట పాఠశాల ఆవరణలో సోమవారం బడి బాట కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. అనంతరం గ్రామంలో బడి ఈడూ పిల్లలను బడిలో చేర్పించాలని ర్యాలీతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వేగోళం సత్యనారాయణ గౌడ్, హైస్కూల్ హెచ్.ఎం ఏం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాల్లు, ఏ.ఎన్.ఎమ్, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపిన ఎన్‌హెచ్ఆర్‌సి టీమ్

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**

రేషన్ షాప్‌లలో కొందరు రేషన్ డీలర్లు కేవైసీ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు అనే విషయాన్ని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పెద్దపల్లి ద్వారా అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన కలెక్టర్ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయగా సంబంధిత అధికారులు రేషన్ షాపులను తనిఖీ చేసిన అనంతరం అవకతవకలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రేషన్ షాపులపై ప్రత్యేక నిగా ఉంచుతామని చెప్పడం జరిగింది. ఇట్టి విషయంపై స్పందించిన కలెక్టర్‌కి, ఉన్నతాధికారులకి ఎన్‌హెచ్ఆర్‌సి ధన్యవాదాలు తెలియజేశారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సర్వమత ప్రార్థనలు

**సూర్య, మంథని**



తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమ లు చేయాలని కోరుతూ ఉద్యమకారులు మంథనిలోని పలు ప్రార్థనాలయాల్లో సర్వమత ప్రార్థనలు చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు డివిజన్ కన్వీనర్ గోగుల రాజిరెడ్డి అధ్యక్షతన మంగళవారం మంథనిలోనీ జమా మసీదులో ప్రార్థనలు చేసిన అనంతరం, బేతేలు చర్చిలో పాస్టర్ నతానియల్‌తో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్, మంథని మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య, ముత్తారం మండలం అధ్యక్షులు బండారి సుధాకర్, కమాన్పూర్ మండలం అధ్యక్షులు దాసరి రామస్వామి, మంథని మండల కోశాధికారి నామని ప్రదీప్,కార్యవర్గ సభ్యులు రొడ్డ లింగయ్య, చంద్రు పట్ల ప్రతాపరెడ్డి, ఎండి సర్వర్,మంథని మండల ఉపాధ్యక్షులు కండెల సమ్మయ్య, జామా మసీద్ మంథని అధ్యక్షులు ఎండి ఫయాజ్, ఉపాధ్యక్షులు కాజా నాసర్ పాల్గొన్నారు.

## ఆలయంలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు

**సూర్య ఓదెల**

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పిలుపుమేరకు అలాగే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఓదెల మండలంలో మల్లికార్జున స్వామి దేవాలయం నందు అలాగే పోచమ్మ తల్లి దేవాలయం దగ్గర మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా పెద్దపల్లి వాస్తవ్యులు బిజెపి సీనియర్ నాయకులు క్రాంతి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి బిజెవైఎం నాయకులు పాల్గొనడం జరిగింది. బీజేవైఎం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వీరాజ్, దాత రాకేష్, అనిల్ రావు, కుమార్ స్వామి, కారంగుల నవీన్, ఆది సతీష్, బిక్షపతి, తుడి రాజేందర్, సత్యనారాయణ, ముత్యాల సంతోష్,లింగాల గోపాల్ రెడ్డి,చర్లపల్లి రాజు, రామినేని రాజేంద్రప్రసాద్, గతం సాయి తదితరులు పాల్గొనడం జరిగింది.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## నిజామాబాద్
## కామారెడ్డి

బుధవారం 11 జూన్ 2025 6 పేజీలు





# "యువ వికాసం" పథకానికి బ్రేక్..!!

- లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు..??
- పెద్ద ఎత్తున యువ వికాసానికి దరఖాస్తులు
- అనర్హులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందకుండా చర్యలు
- దరఖాస్తులను లోతుగా పరిశీలన
- పెద్ద ఎత్తున వినతులు రావడంతో ఈ నిర్ణయం

2లో



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రారంభించాల్సిన యువ వికాసం పథకానికి బ్రేక్ పడింది. ప్రభుత్వం జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకంకు సంబంధించిన మంజూరు పత్రాల పంపిణీ చేయు నున్నట్టుగా ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. రాజీవ్ యువ వికాసం కింద రాయితీతో కూడిన రుణాలు పొందేందుకు ఊహించిన దాని కంటే ఎక్కువ అప్లికేషన్లు రావడం వల్ల ఈ జాబితాను నిశితంగా పరిశీలించాకే అర్హులను ప్రకటిస్తామని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలుస్తుంది.



## నగరంలో యువకుడి దారుణ హత్య

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ నగరం లోని బోర్గం (పి) సమీపంలో యువకుడి దారుణ హత్య కలకలం రేపింది. నాలుగో టౌన్ ఎసై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం, బోర్గం (పి)మెగా వాటర్ ప్లాంట్ వద్ద అర్ధరాత్రి దుండగులు ఓ గుర్తు తెలియని వ్యక్తిని దారుణంగా హతమార్చారు. యువకుడి ముఖం పై బండ రాళ్లతో దాడి చేసిన ఆనవాళ్లు ఉన్నాయి. సమాచారం అందుకున్న నాలుగో టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం దగ్గర డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేపట్టారు.కాగా హత్యకు గురైన యువకుడు ఎవరరనేది ఇంకా తెలియ రాలేదు.యువకుడి సమాచారం తెలిస్తే నాలుగో టోన్ లో సంప్రదించాలని ఎసై శ్రీ కాంత్ తెలిపారు.

### భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన
## అర్జీలను పరిశీలించి పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన అన్ని అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నా రైతులతో మాట్లాడి చాలా కాలంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యల పరిష్కరించడం కోసమే ప్రభుత్వం (మిగతా 2లో)





## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

### - ఇద్దరు మృతి

**సూర్య బీర్కూర్**

బీర్కూర్ మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు. మృతులు ఇల్తాపు గంగారం (40) చించొల్లి గ్రామ%శీ%, నవీన్ (20) అన్నారం గ్రామానికి చెందిన యువకులు ఎదురెదురుగా వస్తూ ఢీ కొనడముతో మృత్యువాత పడ్డారు. సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై రాజశేఖర్ చేరుకొని జరిగిన ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

సూర్య
www.suryaa.com



### రెండో సారి ఎంపీగా గెలిచి

# బండి సంజయ్ కరీనగర్‌కు చిల్లిగవ్వ తేలేదు

### - బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్

**సూర్య, కరీంనగర్**

రెండోసారి ఎంపీగా గెలిచి కేంద్ర సహాయ మంత్రి అయి కూడా సంవత్సరం గడిచిన బండి సంజయ్ కేంద్రం నుంచి కరీంనగర్ అభివృద్ధికి చిల్లి గవ్వ తేలేదు అని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ హెద్దేవా చేసినారు. కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈజీఎస్, అమృత్ లాంటి ఆన్ గోయింగ్ పథకాల పనులను చూపెట్టి సంబరాల పేరిట అబద్ధాన్ని నిజమని నమ్మించే ప్రయత్నం బీజేపి నేతలు చేస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎలాంటి అభివృద్ధి చేయకున్న బీజేపీ నేతలు సంబరాలు నిర్వహించడం విడ్డూరంగా ఉంది అని అన్నారు.బండి సంజయ్‌కు చిత్తశుద్ధి ఉంటే కేంద్రం నుంచి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నవోదయ పాఠశాలలు, సైనిక్ స్కూల్స్ మంజూరు చేయించాలి. వేములవాడ, కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను ప్రసాద్ స్కీంలో చేర్చి అభివృద్ధి చేయాలి.కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రతిరోజూ రైలు నడిచేలా చర్యలు తీసుకోవాలి. నిరుద్యోగ యువత ఉపాధి కోసం కేంద్రం నుంచి కొత్త పరిశ్రమ ఏర్పాటు చేయించాలి.కరీంనగర్



అభివృద్ధి కోసం 200 కోట్లు మంజూరు చేయించాలి. డంప్ యార్డు తొలగింపుకు ఇస్తామన్న వంద కోట్లు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. బి.అర్.ఎస్ చేసిన అభివృద్ధిని బీజేపీ తన ఖాతాలో వేసుకోవడం హాస్యాస్పదం. గతంలో ఐదేళ్లు ఎంపీగా, ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఏడాది కాలంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి నిధులు తేలేదు. మోసం చేసి రెండు సార్లు గెలిచి నయాపైసా అభివృద్ధి చేయని బండి సంజయ్ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి అని అన్నారు. కేసీఆర్, కేటీఆర్ ను తిట్టి నువ్వు నాయకుడివి అయ్యావు.అవినీతి అనకొండలను పక్కన పెట్టుకొని బండి సంజయ్ అవినీతి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. అవినీతి పరులు నీ చుట్టూ ఉన్నారు వారిని ముందుగా ప్రక్షాళన చేపట్టు. నిన్ను ఒడిగొట్టాలని చూసిన వారిని అందలం ఎక్కిస్తున్నావ్. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడిన బి.అర్.ఎస్, కేసీఆర్, కేటీఆర్‌లపై ఇప్పటికైనా దుష్ప్రచారాలు మానుకో అని అన్నారు. బండి సంజయ్ కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా ప్రత్యేక నిధులు తెచ్చి అభివృద్ధి చేయలేదని నిరూపిస్తాం బిఆర్ఎస్ పార్టీ బహిరంగ చర్చకు సిద్ధం... మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్రరాజు, కొత్తపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, కరీంనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, మాట్లాడుతూ బిఆర్ఎస్వి నగర బొంకూరి మోహన్, బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు షౌకాత్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, ఆరె రవి గౌడ్, జెల్లోజీ శ్రీనివాస్, డివిజన్ల ఇన్చార్జిలు ఎడబోయిన శ్రీనివాసరెడ్డి, నారదాసు వసంతరావు, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు సతినేని శ్రీనివాస్, నాగుల కిరణ్ కుమార్ గౌడ్, నాయకులు మేచినేని పవన్ రావు, నబి నాయకులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ క్రీడా పాఠశాలలో

# నాలుగో తరగతి ప్రవేశానికి విద్యార్థినీ విద్యార్థుల ఎంపిక

**సూర్య, కరీంనగర్**

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలలో 2025-26 విద్యా సంవత్సరానికిగాను నాలుగోవ తరగతిలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థిని విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది. మూడు అంచెల్లో ఎంపిక ప్రక్రియ హకీంపేట్, కరీంనగర్, అదిలాబాదులో ఉన్న క్రీడా పాఠశాలలకు మూడు అంచెల్లో ఎంపిక విధానం ఉంటుంది.16 జూన్ నుండి 19 జూన్ వరకు మండల స్థాయి ఎంపిక, మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయిలో ఈ నెల 25,26 తేదీ వరకు, అందులో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో జూలై 1 నుండి జులై 5వరకు ఎంపిక జరుగుతుంది. హకీంపేటలో బాలురులకు 20 సీట్లు,బాలికలకు 20 సీట్లు, కరీంనగర్‌లో బాలురులకు 20 సీట్లు,బాలికలకు 20 సీట్లు అదేవిధంగా అదిలాబాదులో బాలురకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్లు మొత్తం 120 సీట్లకు ఈ ఎంపిక జరుగుతుంది.

**- పోటీల వివరాలు**

30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్,6 ఐ 10 మీటర్ల షటిల్ రన్ మెడిసిన్ బాల్ త్రో,వర్టికల్ జంప్,ఫ్లెక్సిబిలిటీ టెస్ట్,ఎత్తు,బరువు మొత్తం తొమ్మిది విభాగాల్లో 27 మార్కులకు గాను ఫిజికల్ పరీక్షలు నిర్వహిస్తారు. కావలసిన సర్టిఫికెట్స్ వయసు ధృవీకరణ పత్రం,4వ తరగతి స్టడీ సర్టిఫికెట్,3వ తరగతి ప్రోగ్రెస్ కార్డు, ఆధార్ కార్డు, కులం సర్టిఫికెట్, 5 ఫోటోలు,01-09-2016 నుండి 31-08-2017 మధ్యన జన్మించి 8 నుండి 9 సంవత్సరాలు వయసు కలిగినవారు ఈ పోటీలకు అర్హులు.తేదీ 07-06-2025 నుండి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యింది. విద్యార్థిని విద్యార్థులు తమ మొబైల్ నుండి కానీ, లేదా tgss.telangana.gov.inలో తమ వివరాలు నమోదు చేసుకోనవచ్చు. అదేవిధంగా ఈ ప్రవేశాలకు సంబంధించిన పూర్తి సమాచారం కొరకు ఒక ప్రత్యేక క్యూఆర్ కోడ్‌ను కూడా రూపొందించి విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులో ఉంచడం జరిగింది. మరింత సమాచారం కొరకు పరీక్షలు నిర్వహించే తేదీ, ప్రదేశము, ఇతర వివారాల కొరకు జిల్లా యువజన, క్రీడా శాఖ కార్యాలయం, డా.బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో సంప్రదించాలని DYSO ఒక ప్రకటనలో కోరారు. ఈ ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకంగా ఉండేవిధంగా అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామని జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## బీజేపీ నేతల వనమహోత్సవం

**సూర్య, జమ్మికుంట**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ కుమార్ మొదటి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ జన్మదిన సందర్భంగా జమ్మికుంట శ్రీ విద్యారణవాసం లో మొక్కలు నాటడం జరిగింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేకమైన మొక్కలు నాటాలని దేశం కాలుష్య రహిత దేశంగా నిలవాలని దానికి అనుగుణంగా కార్యకర్తల సిద్ధం కావాలని పిలుపునివ్వడంతో జమ్మికుంట బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోరే రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి కంకణాల రామారెడ్డి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి గణేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లెపు రవి, పట్టణంలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

**- శుభాకాంక్షలు తెలిపిన యుటిఎఫ్ జిల్లా ప్రతినిధి బృందం**

**సూర్య, కరీంనగర్**



మానకొండూరు నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి, ఉచిత వైద్యాన్ని అందించి, నిరుపేదలకు ఆర్థిక చేయూతనిచ్చి, ఆపదలో అండగా నిలిచి సత్యనారాయణుడు సాంఘిక సేవ పరాయణుడు అన్న మంచి పేరును సొంతం చేసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు అలుగునూరులోని ఉన్నతి ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు.యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్,ఉపాధ్యక్షురాలు భూపేందర్ కౌర్, జిల్లా కార్యదర్శులు బొజ్జ శ్రీనివాస్, డాక్టర్ ఓల్లాల శ్రీనివాస్, కుడుకల తిరుపతి, మయూరి లక్ష్మణ్‌లు పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ప్రారంభోత్సవ సందర్భంగా రాసిన వార్త వ్యాస కథనాన్ని ఫోటో ఫ్రేమ్ రూపంలో అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన విద్యుత్ కార్యాలయం ప్రారంభం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నూతన విద్యుత్ కార్యాలయం మంగళవారం ప్రారంభమైనట్లు హుజురాబాద్ ట్రాన్స్‌కో టౌన్ ఏఈ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గతంలో ఈ కార్యాలయం బస్టాండ్ పక్కన ఉండేదని, ప్రస్తుతం ఆ కార్యాలయం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఓ పక్కన ఏర్పాటు చేయనుందని, వినియోగదారులు తమ అవసరాల నిమిత్తం కార్యాలయానికి రావచ్చని ఆయన తెలిపారు. కొత్త సెల్ ఫోన్ నెంబర్ 8712483046కు ఫోన్ చేయాలని ఆయన కోరారు.

## ముగిసిన వాలీబాల్ వేసవి శిక్షణ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గత నెల రోజుల నుండి జరుగుతున్న వాలీబాల్ వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మల్లారెడ్డిపల్లి వాలీబాల్ కోచ్ కర్రె నాని గత నెల రోజుల నుండి వాలీబాల్ క్రీడాకారులకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం మెలుకువలు నేర్పించారు. గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉత్తమ క్రీడాకారులుగా పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణ శిబిరంలో 45 క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు గోనెల పెద్దలు, గంధం రాజు, శంకర్, గోపి, కిన్నెర శ్యామ్, హరీష్, పవన్, విజయ్, చందు, గణేష్, వినయ్, కేతన్, సాత్విక్, అరవింద్, సాయి, మణిదీప్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి బడిబాట కార్యక్రమం

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం అలుగునూరు గ్రామం కాకతీయ కాలనిలో అలుగునూరు-2 అంగన్వాడి కేంద్రంలో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిడబ్ల్యూఓ,సిడిపిఓ,సూపర్ వైజర్,అంగన్వాడి టీచర్, తల్లులు,పిల్లలు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ మాట్లాడుతూ బడికి వెళ్ళని పిల్లలను గుర్తించి వారికి బడికి ప్రాముఖ్యతను గురించి తల్లులకు తెలియజేయడం, అంగన్వాడి టీచర్ గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి 3 నుండి 5 సంవత్సరాల పిల్లను గుర్తించి వారిని బడికి పంపాల్సిందిగా తల్లిదండ్రులకు ప్రోత్సహించాలని తెలియజేయడమైనది. పిల్లల యొక్క విద్యాభ్యాసానికి ప్రతి ఒక్క తల్లిదండ్రులు కృషి చేయాలని తెలియజేయడమైంది.

## ఘనంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**సూర్య, కరీంనగర్**



బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదినన్నీ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్‌లోని వృద్ధుల ఆశ్రమంలో బీసీ సంక్షేమ, అనుబంధ సంఘాల నాయకులు జాజుల జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్య క్షుడు నాగుల కనకయ్య గౌడ్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపినిచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీనివాస్ గౌడ్ తన పోరాటాలతో బీసీ విద్యార్థులకు బోధన రుసుముతో పాటు సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటుకు కృషిచేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కూలజన చేసేలా పోరాటం చేశారని అన్నారు. అలాగే జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో బీసీల ప్రతినిత్యం కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని తెలిపారు. అందరి ఆదరాభిమానాలతో వారు నేడు నూరేళ్ళు జీవించి బీసీల హక్కులపై పోరాటం చేస్తూ చట్ట సభల్లో అడుగు పెట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు కాయితోజు బ్రహ్మాచారి, మంతెన కిరణ్, బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, కుసుంబ ఆదర్శ్, బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఊపిరి ఉన్నంత వరకూ ప్రజలకు సేవ చేస్తా

## - జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**సూర్య తిమ్మాపూర్**

ఊపిరి ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. మంగళవారం తిమ్మాపూర్ మండలం అల్గునూరు లోని ఉన్నతి కన్వెషన్ లో పార్టీ శ్రేణుల మధ్య ఆయన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తుద వరకు శ్రమిస్తానన్నారు. కష్టాల్లో వెన్నంటి ఉంటూ వస్తున్న పార్టీ క్యాడర్ ను కాపాడుకుంటానని, వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానన్నారు. చివరి క్షణంలో మంత్రి పదవి రాకపోవడంపై డాక్టర్ కవ్వంపల్లి వ్యాఖ్యానిస్తూ పదవులు శాశ్వతం కాదని, అనుబంధాలే శాశ్వతమన్నారు. మంత్రి పదవి రాలేదని ఎవరూ నిరాశపడవద్దని, ప్రజల ప్రోత్సాహంతో ఆ ప్రయత్నాన్ని కొనసాగిస్తానని, ప్రయత్నించే వారికే విజయం సొంతమవుతుం దన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసేందుకు తరలివచ్చిన ప్రజలకు,పార్టీ శ్రేణులకు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.మాజీ జడ్పీటీసీ, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు





సేవ చేయాలన్న తపన గల వారికి పదవులు ముఖ్యం కాదన్నారు. డాక్టర్ గా, ఎమ్మెల్యేగా అందించిన సేవలతో కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్వావ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ కవ్వంపల్లికి మంత్రిపదవి రాకపోవడం బాధాకరమని, మంత్రిని చేసే బాధ్యత నియోజకవర్గ ప్రజలదేనన్నారు. ఈ వేడుకలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బండారి రమేశ్,నందగిరి రవీంద్రచారి, గోపగోని బస్వాగౌడ్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, కోమట రెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు పులి కృష్ణ, మద్రి ఓదెలు యాదవ్, చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, తమ్మన వేణి రమేశ్ బుధారపు శ్రీనివాస్, ఎస్. కొండల్ రావు, కొత్త తిరుపతిరెడ్డి,చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, అలువాల కోటి, పసుల వెంకటి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఆకుల వెంకన్న,దూలం దేవేంద్ర, రేమిడి తిరుమల్ రెడ్డి,బండారి మల్లేశం, రాములు యాదవ్, ఎలకపల్లి సంపత్, పోలు రాము, రమేష్, మాచర్ల అంజయ్య గౌడ్, ఆశిక్ పాషా, గుజ్జుల రవీంద్ర రెడ్డి, దావు సంపత్ రెడ్డి,కే.మల్లేశం,కంది అశోక్ రెడ్డి, తుర్తి అరవింద్,సాయిరి దేవయ్య, గొల్లెన కొమురయ్య, కోంద్ర సురేశ్, కనకం అశోక్ తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదువుతోపాటు నైపుణ్యం తప్పనిసరి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - ముగిసిన టెక్నికల్ టీచర్స్ కోర్సు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

చదువుతోపాటు నైపుణ్యం తప్పనిసరి అని, అప్పుడే ఎంచుకున్న రంగంలో విజయం సాధిసా ్తరని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో 42 రోజులుగా నిర్వహి స్తున్న టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్స్ ముగింపు కార్యక్రమం మంకమ్మ తోటలోని ప్రభుత్వ (ధన్గర్ వాడి) పాఠశాలలో మంగళ్వారం జరిగింది. టైలరింగ్, డ్రాయింగ్, ఎంబ్రా యిడరీ విభాగాల్లో శిక్షణ పొందిన 769 మంది సిద్ధం చేసిన పలు రకాల ఆర్ట్ క్రాఫ్ట్, డ్రెస్ మెటీరియల్, పెయింటింగ్స్ తో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్ తిలకించిన కలెక్టర్ శిక్షణ పొందిన వారి సృజనాత్మకతను అభినందించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు జిల్లాల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్స్ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో కరీంనగర్ జిల్లాలో కూడా ఉందని, 769 మంది శిక్షణకు హాజరయ్యారని తెలిపారు. ఇక్కడ నేర్చుకున్న మెళకువలతో నైపుణ్యాన్ని కొనసాగించాలని అన్నారు. అంగన్వాడి, బాలసదన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కావలసిన డ్రెస్ మెటీరియల్ కుట్టి ఇవ్వడం ద్వారా టైలరింగ్ లో నైపుణ్యం సాధించడంతో పాటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సాయం చేసిన వాళ్లు కూడా అవుతారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు కావలసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కూడా శిక్షణ పొందిన వారు తయారు చేయవచ్చని సూచించారు. ఆర్ట్ క్రాఫ్ట్ లో నైపుణ్యం ఉన్నవారు జీవితంలో తప్పకుండా విజయం సాధిస్తారని తెలిపారు. నేటి రోజుల్లో




చదువు మాత్రమే కాకుండా జీవన నైపుణ్యం తప్పనిసరిగా మారిందని అన్నారు. టెక్నికల్ రంగానికి ఎంతో విలువ ఉందని తెలిపారు. అనంతరం కోర్సును విజయ వంతంగా పూర్తి చేసి ప్రతిభ చాటిన వారికి బహుమ తులు, ప్రశంసా పత్రాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డి.ఈ.ఓ ఆంజనే యులు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, సూపరింటెండెంట్ నరసింహ స్వామి, ఏసీజీ సంధ్యారాణి, కోర్స్ డైరెక్టర్ రామస్వామి, కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, నాగేశ్వరరావు, ధన్గర్ వాడి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, ప్రమోద, కేఎస్.అనంతాచార్య, గాజుల రవీందర్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే సత్యనారాయణ జన్మదిన వేడుకలు

**సూర్య - మానకొండూర్ :**

డిసిసి అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో మానకొండూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారా యణ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కోసి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి,ఆరోగ్య ప్రదాత డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు మానకొండూరు మండల కేంద్రంలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ చేయూతనందించే గొప్ప నాయకుడు కవ్వంపల్లి అని కొనియాడారు. రానున్న రోజుల్లో ఆయన ఆయురా రోగ్యాలతో వర్ధిల్లుతూ మరిన్ని అత్యున్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా భగవంతుని వేడుకున్నట్లు చెప్పారు.ఈ వేడుకల్లో మానకొండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మద్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్,నాయకులు రామిడి తిరుపతి,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,ద్యావ



శ్రీనివాస్ రెడ్డి,సాయిరి దేవయ్య,రేమిడి శ్రీనివాస్ రెడ్డి, ఎండి. ఇర్ఫాన్,తోట శ్రీనివాస్,నాగిశెట్టి రాజయ్య,బుర్ర శ్రీకాంత్,బొంగోని సునీల్ గౌడ్,ముక్కెర సతీష్,ఎడ్ల శ్రీధర్,నరేష్,కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఘనస్వాగతం పలికిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**

మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి తొలిసారి ధర్మపురి నియోజకవర్గం వెళ్తున్న క్రమంలో కరీంనగర్ బైపాస్ ఎన్టీర్ విగ్రహం వద్ద సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఎండి తాజుద్దీన్, కొరివి అరుణ కుమార్, సమద్ నవాబ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి,అట్టెపు వేణు,దన్న సింగ్,మీరజ్,మాసూమ్ ఖాన్,నెల్లి నరేష్,మూల జైపాల్,షబానా మహమ్మద్,ముల్కల కవిత,అస్తపురం తిరుమల,ఊరడి లత,జ్యోతిరెడ్డి,హసీనా తదితరులు పాల్గొన్నారు.



## డా.భూంరెడ్డి పార్థీవదేహానికి నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య కరీంనగర్**

డా.భూంరెడ్డి మరణం తీరని లోటని వైద్య వృత్తితో పాటు సామాజిక సేవకై వారి జీవితం మొత్తం అవిరళ కృషి చేశారని అన్నారు.వారు ఏంఎస్ చదువుతున్న రోజుల్లో ఢిల్లీలోని ఎయిమ్స్ లో గోల్డ్ మెడలిస్ట్ పట్టా అప్పటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా అందుకొని ఆరోజుల్లో అనారోగ్య కారణాలతో జవహర్ లాల్ నెహ్రూ ఆసుపత్రిలో చేరిన సమయంలో డా.భూంరెడ్డిని స్వయంగా పిలిపించుకుని వైద్య సేవలు పొందడం గర్వించదగ్గ విషయం అని అన్నారు.మా తండ్రి శ్రీపాద రావుకి కూడా మంచి మిత్రులని అన్నారు.వారి మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలియజేశారు.వారి కుమారుడు సూర్య నారాయణ రెడ్డి ని కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారితో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను తిరిగి అందజేసిన కరీంనగర్ రూరల్ పోలీసులు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ రూరల్ మండలం గోపాలపురం గ్రామానికి చెందిన మేడిద హరీష్ అను వ్యక్తి తన మొబైల్ ఫోన్ కరీంనగర్ రూరల్ పరిధిలో పోగొట్టుకోగా అట్టి మొబైల్ ని కరీంనగర్ రూరల్ సిఐ



మంచిర్యాలలో ఉన్నట్లుగా CEIRటెక్నాలజీ అను సాంకేతిక పరిజ్ఞానంతో కనుగొని మంగళవారం అట్టి ఫోన్ ను బాధిత హరీష్ కి అప్పగించారు.ఇట్టి ఫోన్ ను ట్రేస్ చేయడంలో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను రూరల్ సిఐ ఏ.నిరంజన్ రెడ్డి అభినందించారు.

## పర్వతారోహకుడికి అభినందన

**సూర్య కరీంనగర్**

తెలంగాణకు చెందిన యువ పర్వతారోహకుడు భూక్య యశ్వంత్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం యశ్వంత్ జిల్లా కలెక్టర్ ను కలిసి తాను అధిరోహించిన మిజోరం,



మణిపూర్, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని ఎత్తైన శిఖరాల ఫోటోలను కలెక్టర్ కు అందించారు. ఈ సందర్భంగా యశ్వంత్ ను కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో మరింత ఎత్తైన శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.